జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట






శనివారం, ఫిబ్రవరి 14, 2026 | పేజీలు: 6


## ప్రజా తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ

# పాలనకు నిదర్శనం

-మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం

-కొల్లాపూర్ మున్సిపల్ కోటపై కాంగ్రెస్ పార్టీ జెండా

-16 మంది గెలుపొందిన కౌన్సిలర్ల్ విజయోత్సవ ర్యాలీలో

-రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**
పట్టణ పరిధిలో ఉన్న 19 మునిసిపల్ వార్డులు ఉండగా ఫిబ్రవరి 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు జరిగిన భాగములో 13వ తేదీన శుక్రవారం రోజు పీజీ కాలేజీ భవనంలో కొల్లాపూర్ మున్సిపల్ ఓటింగ్ లెక్కింపు జరిగినది, ఇందులో భాగంగా కొల్లాపూర్ మునిసిపాలిటీ కౌన్సిలర్లు గా 16 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలో బాబు జగజీవన్ రావు విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాలలు సమర్పించి అక్కడినుండి అంబేద్కర్ విగ్రహం వరకు విజయవత్స ర్యాలీ. ర్యాలీలో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు,కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ప్రజలు స్పష్టమైన తీర్పు ప్రజా తీర్పు మా ప్రభుత్వ పాలనకు నిదర్శనం మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయకేతనం.

-మిగతా 2లో..

## నాగర్ కర్నూల్ మున్సిపాలిటీపై ఎగిరిన

# కాంగ్రెస్ జెండా




-ప్రజా తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనం

-24 వార్డులకు గాను 18 స్థానాల్లో కాంగ్రెస్ విజయం

-6 స్థానలకే పరిమితమైన బిఆర్ఎస్

-ఖాతా తెరవని బి.జే.పి

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 13ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.పట్టణంలో 24మునిసిపల్ వార్డులు ఉండగా ఫిబ్రవరి 11న, జరిగిన మున్సిపల్ ఎన్నికలో భాగములో శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో 18 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించగా,బి.ఆర్.పార్టీ 6 స్థానాలకే పరితం కాగా బి.జే.పి పార్టీతెరవలేదు.కాంగ్రెస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ సునాయాసంగా దాటడంతో మున్సిపల్ పీఠం హస్తగతమైంది.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీకూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ల పక్కా వ్యూహంతోనే విజయం సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలురుపుకుంటున్నారు.

**-జిల్లాలో కొనసాగుతున్న కాంగ్రెస్ హవా**
**మూడు మున్సిపాలిటీలలో విజయం**

మున్సిపల్ ఎన్నికలలో నాగర్ కర్నూల్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ హవా మరోసారి కనిపించింది.జిల్లాలో ఉన్న మూడు మునిసిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జండా ఎగరవేశారు.నాగర్‌కర్నూల్ మున్సిపాలిటిలో 24 స్థానాలకు గాను 18 స్థానాలలో కాంగ్రెస్ గెలిచింది, కల్వకుర్తిలో 22 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 13 చోట్ల విజయం సాధించగాకొల్లాపూర్ లో 19 స్థానాలకు గాను 16 చోట్ల విజయం సాధించింది.



## కట్టుదిట్టమైన భద్రత నడుమ మున్సిపల్

# ఎన్నికల కౌంటింగ్ పూర్తి

### జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**గద్వాల ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేశారు.ముఖ్యంగా గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన లెక్కింపు గోనుపాడు ప్రభుత్వ

-మిగతా 2లో..





## ఓట్ల లెక్కింపుకు

# కట్టుదిట్టమైన భద్రత

-పాలమూరు యూనివర్సిటీలో ఎస్పీ జానకి పర్యవేక్షణ

- అనుమతి ఉన్నవారికే ప్రవేశం...

నిషేధాజ్ఞలతో పకడ్బందీ ఏర్పాట్లు

# ప్రజా తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనం

కొల్లాపూర్ ఫిబ్రవరి 13 మునిసిపల్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని ఈ ఫలితాలే ముఖ్యమంత్రి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం. మంత్రి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ. ఏ ఎన్నికలైనా విజయం కాంగ్రెస్దేనని మరోసారి రుజువయిందని వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కొల్లాపూర్ మునిసిపల్ అభివృద్ధి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని వివరించారు. అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాల్లోనూ గెలుచుకోవడం కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మొత్తం 19 వార్డులు కాగా అందులో కాంగ్రెస్ పార్టీ 16 స్థానాలను కైవసం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల తీర్పుని మంత్రి మాట్లాడారు, ప్రతిపక్షాలు చేస్తున్న మాపై చెడు ప్రచారాలను విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారి తీర్పుతో ప్రతిపక్షాలకు మున్సిపల్ ఫలితాలలో ప్రజలు ప్రతిపక్ష పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని మంత్రి జూపల్లి వివరించారు. మార్చి నెలలో రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలోను కాంగ్రెస్ పార్టీకి ఇదే తీర్పు ప్రజలు ఇస్తారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తం చేశారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పూర్తి





పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించబడింది. గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఉదయం స్ట్రాంగ్ రూమ్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి,బ్యాలెట్ బాక్సులను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్‌కు తరలించారు.ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టి, అనంతరం సాధారణ బ్యాలెట్ పత్రాల కౌంటింగ్‌ను ప్రారంభించారు.కౌంటింగ్ ప్రారంభానికి ముందు జిల్లా ఎస్పీ స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలను పూర్తిగా తనిఖీ చేసి,భద్రతా సిబ్బందికి అవసరమైన సూచనలను చేశారు.కౌంటింగ్ కేంద్రం చుట్టుపక్కల మూడంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి,అనుమతి ఉన్న వ్యక్తులకే ప్రవేశం కల్పించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు,అభ్యర్థులు,ఏజెంట్లు తమ గుర్తింపు కార్డులతోనే లోనికి అనుమతించబడ్డారు.సీసీ కెమెరాల ద్వారా కేంద్రంలోని అన్ని హాల్స్‌ను నిరంతరం పర్యవేక్షించారు.కౌంటింగ్ సమయంలో ఎలాంటి గందరగోళం తలెత్తకుండా ప్రతి హాల్ వద్ద ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించారు.కేంద్రం వెలుపల ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి,వాహనాల రాకపోకలను సజావుగా నిర్వహించారు.లెక్కింపు పూర్తయ్యే వరకు కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు కొనసాగించామని,ఫలితాల ప్రకటన అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసే కార్యక్రమం కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని ఎస్పీ పేర్కొన్నారు.

## ఓట్ల లెక్కింపుకు కట్టుదిట్టమైన భద్రత

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయం ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీ, దేవరకద్ర మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని ఎస్పీ స్వయంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆమె బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్ భద్రత, నిషేధాజ్ఞల అమలు వంటి అంశాలను సమీక్షించారు. ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా తగిన సంఖ్యలో పోలీసు బలగాలను మోహరింపజేసినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, “ఓట్ల లెక్కింపు అత్యంత కీలక దశ. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంది. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయి. అనుమతి ఉన్న అధికార ప్రతినిధులు, సిబ్బంది మాత్రమే కేంద్రంలోకి అనుమతించబడతారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి” అని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద అదనపు సివిల్, రిజర్వ్ పోలీసు సిబ్బందిని మోహరింపజేసి పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.




## శ్రీనివాస కాలనీలో బీజేపీ జెండా

- 123 ఓట్ల మెజార్టీతో గుండ సంతోష్ ఘన విజయం
- రిటైర్డ్ ఉద్యోగుల ఉసురు తగిలిందా.? ...
-కాంగ్రెస్ అభ్యర్థి జీ రాజేందర్ రెడ్డి కి చేదు పరాభవం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ శ్రీనివాస కాలనీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి 123 ఓట్ల స్పష్టమైన మెజార్టీతో విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో బీజేపీ అభ్యర్థి ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్‌కు షాక్ ఇచ్చారు. డివిజన్‌లో రిటైర్డ్ ఉద్యోగులు అధికంగా నివసిస్తుండటంతో వారి సమస్యలు, పెన్షన్, మౌలిక వసతుల అంశాలు ఎన్నికల్లో ప్రధానంగా మారాయి. ఈ వర్గం అసంతృప్తి కాంగ్రెస్ పార్టీకి ప్రతికూలంగా మారి ఓటింగ్‌పై ప్రభావం చూపిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రచారంలో బీజేపీ అభ్యర్థి కాలనీ అభివృద్ధి, రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడంతో ఓటర్లు మద్దతు పలికారు. ఫలితంగా కాంగ్రెస్ అభ్యర్థి ఘోర పరాభవాన్ని ఎదుర్కొన్నారు.

విజయం అనంతరం బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకోగా, ఈ ఫలితం డివిజన్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందనే చర్చ సాగుతోంది.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



**కొల్లాపూర్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

మండల పరిధిలో ఉన్నపాఠశాల సందర్శనలో భాగంగా శుక్రవారంరోజు నర్సింగరావుపల్లి గ్రామ యుపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ అక్కడ మధ్యాహ్న భోజనం పరిశీలించి. విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందివ్వవలెను మరియు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుల సమావేశం పెట్టి విద్యార్థులకు ప్రగతి విద్యాలో ఎఫ్ ఎల్ ఎస్ ముందంజలో ఉండవలెనని అలాగే విద్యార్థుల టీచర్ల రిజిస్టర్లను పరిశీలిం
చి పలు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఉపాధ్యాయులు రామకృష్ణ లక్ష్మీ మేడం సీఆర్పీ మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## 41వ డివిజన్‌లో సత్తా చాటిన బీఆర్ఎస్

--65 ఓట్ల మెజార్టీతో శ్రీలక్ష్మీ నరేష్ ఘన విజయం
- కాంగ్రెస్ అభ్యర్థి స్వప్న లక్ష్మణ్ యాదవ్‌కు నిరాశ...

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో 41వ డివిజన్‌లో ఉత్కంఠభరిత పోరుకు తెరపడింది. భారత్ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి శ్రీలక్ష్మీ నరేష్ 65 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు.

ప్రారంభం నుంచే పోటీ హోరాహోరీగా సాగగా, ప్రతి రౌండ్‌లో ఆధిక్యం మారుతూ ఉత్కంఠ నెలకొంది. చివరికి బీఆర్ఎస్ అభ్యర్థి 65 ఓట్ల మెజార్టీని నిలబెట్టుకుని గెలుపును ఖాయం చేసుకున్నారు. ఇక ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన కే. స్వప్న లక్ష్మణ్ యాదవ్ ఆశించిన ఫలితాన్ని అందుకోలేక ఓటమిని చవిచూశారు. ప్రచారం జోరుగా సాగించినప్పటికీ ఓటర్ల తీర్పు బీఆర్ఎస్ వైపే మొగ్గుచూపింది.

విజయం అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకోగా, డివిజన్ అభివృద్ధి, మౌలిక వసతులపై మరింత దృష్టి సారిస్తానని శ్రీలక్ష్మీ నరేష్ హామీ ఇచ్చారు. 41వ డివిజన్ ఫలితం కార్పొరేషన్ రాజకీయాల్లో ఆసక్తికర చర్చలకు దారితీసింది.



# "మాఓటు - మా హక్కు" వేయకుండా కాలరాసి కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసిన జిల్లా అధికారులు..?

**- ఓటు వేయంది ప్రజలు కాదు... ఓటు వేయనివ్వని వ్యవస్థదే..!**

**- అధికారుల నిర్లక్ష్యం -- కార్పొరేట్‌లకు కాపలా, ప్రజాస్వామ్యానికి తాళం... మహబూబ్‌నగర్ ఓటింగ్ శాతం పడిపోవడానికి అసలు కారణం ఇదేనా..?**






మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) : "గడ్డి పైన మేకను కట్టేసి పచ్చికనే లేదంటారా?" అన్నట్టుగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గిందని ప్రజలపైనే నెపం మోపడం ఇప్పుడు అధికారులకు అలవాటైపోయింది. కానీ అసలు నిజం మాత్రం "చేతికి పని పెట్టి ఓటు వేయమంటే ఎలా?" అన్నట్లుగానే ఉంది.

ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గణనీయంగా తగ్గడం ప్రజల్లో నిరుత్సాహం వల్ల కాదు... అధికారుల నిర్లక్ష్యం, జిల్లా ఎన్నికల అధికారి ప్రణాళికల లోపం, కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చిన 'అలక్ష్య ఆశీర్వాదం' వల్లే జరిగిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

ప్రజాస్వామ్యంలో ఓటు పండుగ అయితే... అధికారుల పనితీరుతో మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో మాత్రం అది 'డ్యూటీ డే'గా మారిపోయింది. అమర రాజ, ఎసర్, చెన్నయ్ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా, సీ ఎం ఆర్, ఇతర కార్పొరేట్ సంస్థలు, మాల్స్, రిలయన్స్ సంస్థ, మరియు ఫార్మా, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు సెలవులు ప్రకటించకపోవడం వల్ల వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు ఓటింగ్ కేంద్రాల దారి పట్టకుండా అడ్డుకట్ట వేసిందనే చెప్పవచ్చు.

"ఓటు వేయాలి" అని ప్రభుత్వం ఒకవైపు చెప్పినట్లే చెప్పి... "మీ..పని మానొద్దు" అని మరోవైపు కంపెనీలకు నిశ్శబ్ద అనుమతిని ఇవ్వడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం కాదా.?

ఉద్యోగి ఉదయం నుంచి రాత్రి వరకు డ్యూటీలో ఉంటే, ఓటు ఎలా వేస్తాడు?

పోలింగ్ బూత్ దారి కంటే టైమ్ కార్డు, జాబ్ కార్డు లు ముఖ్యం అయితే, ఓటు హక్కు ఎక్కడ నిలుస్తుంది.?

ఇది ప్రజల నిరాసక్తత కాదు...అదికార వ్యవస్థ నిర్లక్ష్యంతో సృష్టించిన అడ్డంకి.?

"తలుపు మూసేసి లోపలికి రాలేదేమిటబ్బా..?" అన్నట్టు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకుండా, అవగాహన కల్పించకుండా, కార్పొరేట్‌లపై ఒత్తిడి చేయకుండా చేతులు ముడుచుకుని కూర్చున్నారనేది గణాంకాలే చెబుతున్నాయి. ఎన్నికల రోజు "ప్రత్యేక సెలవు అమలు చేయాలని చట్టం" ఉన్నా... క్షేత్ర స్థాయిలో వాటి అమలు మాత్రం గాలికి వోదిలేశారు. 11 వ తేది గురు వారం నాడు జరిగిన పోలింగ్‌లో ఓటింగ్ శాతం గణనీయంగా తగ్గడంతో ప్రజలపై నెపం మోపడం సులభం. కానీ గణాంకాలు చూస్తే అసలు తప్పు ఎక్కడుందో స్పష్టంగా కనిపిస్తోంది.

జిల్లా కేంద్రంలోని పలు డివిజన్లలో నమోదైన ఓటింగ్ శాతం ఇలా ఉంది ---

మహబూబ్‌నగర్ -- 67.73% (అత్యల్పం)
భూత్‌పూర్ -- 84.58%
దేవరకద్ర -- 85.51%
గద్వాల -- 74.57%
అయిజ -- 84.69%
వడ్డేపల్లి -- 84.26%
అలంపూర్ -- 81.18%
నారాయణపేట్ -- 74.18%
మక్తల్ -- 70.20%
కోస్గి -- 74.83%
మద్దూర్ -- 79%
వనపర్తి -- 71.57%
కొల్లాపూర్ -- 78.71%
పెబ్బేరు -- 83.11%
ఆత్మకూర్ -- 77.36%
అమరచింత -- 83.58%
నాగర్‌కర్నూల్ -- 73.98%
కల్వకుర్తి -- 80.80%
కోల్హాపూర్ -- 80.10%

ఈ గణాంకాల్లో స్పష్టంగా కనిపిస్తున్న విషయం ఏమిటంటే... గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పైగా పోలింగ్ నమోదవుతుండగా, పట్టణ కేంద్రం మహబూబ్‌నగర్‌లో మాత్రం కేవలం 67.73 శాతం మాత్రమే. అంటే ప్రజలకు ఆసక్తి లేదనే కాదు... అవకాశం ఇవ్వలేదనే అర్థంతో పాటు ఇప్పించలేదని కుడా తెలుస్తోంది.

కార్పొరేట్ కంపెనీలు, షాపింగ్ మాల్స్, ప్రైవేట్ సంస్థలకు సెలవులు ఇవ్వకపోవడం వల్ల వేలాది మంది ఉద్యోగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేకపోయారు. "డ్యూటీ చేసుకో... ఓటు తర్వాత చూసుకో " అన్నట్టుగా వ్యవహరించడం వల్లే పట్టణ ఓటింగ్ పడిపోయిందని ఉద్యోగ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

" ప్రజాస్వామ్య పండుగను కూడా కార్పొరేట్ క్యాలెండర్ "కు తాకట్టు పెట్టేసినట్టే మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల పరిస్థితి కనిపించింది.

"పల్లెలో రైతు పని మానేసి ఓటు వేస్తాడు... రోజుకూలి తన దినసరి పని వదిలి ఓటు వేస్తాడు...కానీ పట్టణాలలో పని చేస్తున్న ఉద్యోగికి మాత్రం ఓటు హక్కు 'లగ్జరీ' అయిపోయింది."

ఇది అధికారుల వైఫల్యం కాకపోతే మరేంటి.?

"కాపలాదారుడే కంచె కొట్టాడంటే పొలం ఎలాగుంటుంది..? " అన్న చందంగా ఎన్నికల నిర్వహణ బాధ్యత చూడాల్సిన అధికారులే ఓటు హక్కు నూ వియోగించే విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఓటింగ్ శాతం ఎలా పెరుగుతుంది.? ప్రజలవైపు వేలెత్తి చూపే ముందు, తమ వైఫల్యాన్ని అధికారులు అంగీకరించాలి. కార్పొరేట్ సంస్థలకు కఠిన ఆదేశాలు, తప్పనిసరి సెలవులు, ముందస్తు అవగాహన కార్యక్రమాలు, రవాణా సదుపాయాలు కల్పించి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేది. జిల్లా అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, మీన వేషాలనుండి మేల్కొని "తప్పు జరిగిందా?" అని ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. లేకపోతే వచ్చే ఎన్నికల్లో కూడా ఇదే కథ మళ్లీ పునరావృతం అవుతుంది.

ప్రజాస్వామ్యం ఓటు హక్కు వినియోగం తోనే బతుకుతుంది...కాని మహబూబ్ నగర్ లో మాత్రం అధికారుల నిర్లక్ష్యంతో చనిపోతుంది. ఇకనైనా "మాఓటు -- మా హక్కు" అన్న నినాదం కాగితం మీద కాకుండా క్షేత్ర స్థాయిలో అమలు కావాలి.లేకపోతే... "ఎన్నికలున్నాయ్... ఓట్లు వేసేవారూ లేరు.. అదికారులు వారికి తీరికా.. ఇప్పించరు.!" అనే దుస్థితి ఎదుర్కొనక తప్పని పరిస్థితి.!!

## గద్వాల జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు 77 వార్డులు ఉండగా ఏ పార్టీకి ఎంత మెజార్టీ

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 13:**

గద్వాల జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు 77 వార్డులు ఉండగా ఏ మున్సిపాలిటీకి ఎన్ని వార్డులు అలంపూర్ మున్సిపాలిటీకి 10 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 5 వార్డులు కైవాసం చేసుకుంది. బిఆర్ఎస్ పార్టీకి 5 వార్డులు కైవసం చేసుకుంది ఇతర పార్టీలకు జీరో డిపాజిట్ రావడం జరిగింది.

""వడ్డేపల్లి మున్సిపాలిటీ"" లో 10 వార్డులు ఉండగా
కాంగ్రెస్ పార్టీకి 1.
బిఆర్ఎస్ పార్టీకి 1.
సింహం గుర్తు ఏఐఎఫ్ బి అంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి 8.
ఇతర పార్టీలకు 0 డిపాజిట్.

""అయిజ మున్సిపాలిటీ లో 20 వార్డులు. బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులు 13 మంది గెలుపు
కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులు 7 వార్డులలో గెలుపు. ఇతర పార్టీలకు జీరో డిపాజిట్.

""""గద్వాల మున్సిపాలిటీ లో 37 వార్డులు ఉండగా "కాంగ్రెస్ పార్టీ కి అభ్యర్థులు16 మంది గెలుపు.
"బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులు 11వార్డులలో గెలుపు.
""ఇతర పార్టీలు అభ్యర్థులు
"బిజెపి పార్టీ అభ్యర్థులు 7 వార్డులలో గెలుపు.
ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇద్దరు గెలుపు.
"ఎంఐఎం పార్టీకి సంబంధించిన వ్యక్తి ఒకరు గెలుపు.

గద్వాల జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో
కాంగ్రెస్ పార్టీకి మొత్తం 26 వార్డులు రావడం జరిగింది.
బిఆర్ఎస్ పార్టీకి మొత్తం 31వార్డులు రావడం జరిగింది.ఇతర పార్టీల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి 8.
బిజెపి పార్టీకి 7.
ఇండిపెండెంట్ వారికి 2. ఈ విధంగా ఆయా పార్టీలకు గద్వాల జిల్లా నాలుగు మున్సిపాలిటీలో వచ్చినటువంటి రిజల్ట్. నాలు మున్సిపాలిటీలో గాను 77 వార్డులు.

## పెద్దాపూర్ లో ఈ నెల 15 నుండి మహా శివరాత్రి ఉత్సవాలు

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 13ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామంలోనిశ్రీ ఆంజనేయ రాజ రాజేశ్వరి దేవాలయంలోఈ నెల 15 (ఆదివారం) నుండి మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీసభ్యులకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ,తేది ఆదివారం ఉదయం 10:00 గంటలకు శివునికి అభిషేకాలు,సాయంత్రం 5:00 గంటలకుస్వామివారి ఊరేగింపు,సేవా కార్యక్రమాలు,రాత్రి7:30 కి శివపార్వతుల కళ్యాణం,16వ,తేది సోమవారం ఉ.11:00 గంటలకు బండ్ల ఊరేగింపు, మధ్యాహ్నం భోజనం,తదితర కార్యక్రమాలనునిర్వహించడం జరుగుతుందని కావున భక్తులుఅధికసంఖ్యలో పాల్గొని స్వామీ వారి కృపకుపాత్రులు కాగలరని దెవస్థాన కమిటీ సభ్యులుతెలిపారు.



## కొప్పునూర్ వసతిగృహంలో 'ఫ్రైడే--డ్రైడే'

చిన్నంబావి,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి) చిన్నంబావి,మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహంలో శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్లు హాస్టల్ అంతటా శుభ్రత పనులు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజూ ఇలాగే వసతిగృహాన్ని శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరమవుతాయని తెలిపారు. ముఖ్యంగా ఈగలు, దోమల బారి నుంచి రక్షణ పొందవచ్చన్నారు. కష్టం అనుకోకుండా ఇష్టంతో పనిచేసి హాస్టల్‌ను శుభ్రంగా ఉంచేందుకు వర్కర్లు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు.గతంలో విద్యార్థులు గజ్జి, దురద వంటి చర్మ వ్యాధులతో బాధపడేవారని, ఇప్పుడు అలాంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారంటే దానికి కారణం పరిశుభ్రతేనని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, త్రాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వర్కర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో వర్కర్లు నరేష్, గోవిందు పాల్గొన్నారు.



# కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు





**కొల్లాపూర్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మునిసిపాలిటీ కి ఈనెల 11వ తేదీన ఎలక్షన్ జరిగినది. ఓట్ల లెక్కింపు శుక్రవారం రోజు కొల్లాపూర్ పట్టణ పరిధిలోని ఉన్న పీజీ కళాశాల భవనంలో కౌంటింగ్ ఏర్పాటు, కౌంటింగ్ కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి కౌంటింగ్ ఓట్ల లెక్కింపు శుక్రవారం రోజు ఉదయం 8 గంటల కు ప్రారంభించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీకి జరిగిన 19 వార్డుల లెక్కింపు. మొత్తం మూడు రౌండ్లుగా ఎలక్షన్ అధికారులు ప్రకటించారు.

మొదటి రౌండులో ఫలితాలు 1.2.6.9.12.14 17 వార్డులు లెక్కింపు జరిగినది, ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, ఒకటో వార్డు పసుపుల సుజాత, రెండవ వార్డు ఉడుతల విజయలక్ష్మి ఒక్క ఓటు మెజార్టీతో గెలుపొందారు. 6. వార్డు నుండి రెడ్డి జ్యోతి 464 ఓట్ల మెజార్టీతో. 9వ అభ్యర్థి షేక్ రహీం భాష 145 ఓట్ల మెజార్టీతో. 14వ వార్డు అభ్యర్థి సిబిడి నరసింహారావు 184 ఓట్ల మెజార్టీతో. 17వ వార్డు నుండి కర్ణ శివ 330 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ కౌన్సిలర్ గా బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. ఇది ఇలా ఉండగా, టిఆర్ఎస్ పార్టీ నుండి ఇటుకల సాయిరాం 22 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

రెండో రౌండ్లో కౌంటింగ్ లో ఫలితాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులు. 4వ వార్డ్ ఖాదర్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గెలుపు 60 ఓట్ల మెజార్టీతో. 18 వ వార్డు గౌతమ్ శ్రీదేవి గౌడ్ కాంగ్రెస్ పార్టీ 270 ఓట్లు మెజార్టీ గెలుపు. 13వ వార్డు వంగ అనూష రాజశేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గెలుపు. 15వ వార్డు మాన పాడు నరసింహ కాంగ్రెస్ పార్టీ గెలుపు 276 ఓట్ల మెజార్టీ. 10.వ వార్డు బోరెల్లి మహేష్ 51 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుపు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ 7.వార్డులో బలపరిచిన అభ్యర్థి బండల వెంకటమ్మ వెంకటస్వామి బిఆర్ఎస్ పార్టీ గెలుపు 87 ఓట్ల మెజార్టీతో. అనంతరం రెండవ రౌండ్ పూర్తి అయ్యేసరికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మెజార్టీ గెలుపులు ఎక్కువ ఉన్నాయి.

మూడో రౌండ్లో కౌంటింగ్ లెక్కింపులో.5.8.11.16.19. వార్డులలో, 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకల రమ్య నాగరాజు గెలుపు. 8. వ వార్డులలో ఎం.డి. అన్వర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు. 11వ వార్డులో స్వప్న శిల్ప తేజ కిరణ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు. 16వ వార్డులో పెబ్బేటి శేఖర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు. 19వ వార్డులో కాటమోని లహరి వేణు గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు.

11వ తేదీన కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల గెలుపులు. కొల్లాపూర్ మున్సిపాలిటీ కోటపై కాంగ్రెస్ పార్టీ జెండా. 16వ తేదీన మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల మూడు రౌండ్ల ఫలితాలు ఎలక్షన్ అధికారులు అధికారంగా వెల్లడించారు.

# నకిలీ లింకులను నమ్మి ఆన్లైన్ మోసాలకు గురి కావొద్దు

## ఆన్లైన్ మోసాల అవగాహన సదస్సులో టిపిజీవి మేనేజర్ శ్రీకాంత్

**నర్వ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

ఆన్లైన్లో వస్తున్న నకిలీ లింకులను నమ్మి ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని నర్వ టిపిజివి బి మేనేజర్ శ్రీకాంత్ అన్నారు, శుక్రవారం నర్వ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఆన్లైన్లో ఫైబర్ నేరగాల మోసాలకు గురి కావద్దని బ్యాంకు ఖాతాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు ఆన్లైన్లో మీ ఫోనుకు లింకులను పంపించి అనవసరంగా మీ బ్యాంకు నుండి మాట్లాడుతామని మిమ్ములను నమ్మించి ఆధార్ కార్డు నెంబరు ఆన్లైన్లో లింకులను ఓటీపీలను చెప్పాలని కోరడం మీరు నిజంగానే బ్యాంకర్లు మాట్లాడుతున్నారని తెలిసి తెలియక మీ ఆధార్ కార్డుల. నెంబర్లు గాని లింకులు గాని చేసుకుంటే ఇతరులకు ఓటీపీ అడిగితే చెబితే గాని మీరు మోసానికి గురైనట్లేదని మీ ఖాతాలో ఉన్న డబ్బులను లాగేసుకుంటారని తెలిపారు, ఇలాంటి ఆన్లైన్ మోసాలకు గురికా వద్దని అవగాహనదిపరిచారు, మీ ఖాతాలో ఏమైనా ఆటంకాలు కలిగితే నేరుగా బ్యాంకుకు వచ్చిన ఆధార్ కార్డును తో ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు, ఇదే విధంగా, ప్రతి ఒక్కరూ ప్రమాద, నార్మల్ డెత్ లకు సంబంధించిన ఇన్సూరెన్స్ లు చేసుకోవాలని తెలిపారు, ఖాతాలో తప్పనిసరి మినిమం 1000 రూపాయలు ఉండాలని ఆదేశించారు, ప్రభుత్వపరంగా ఉన్నటువంటి ఫసల్ బీమా, తదితర బీమా చేసుకున్న వారి ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్ 1500 లేకపోతే అదే సమయానికి ప్రమాదము జరిగినట్లయితే సకాలంలో ఇన్సూరెన్స్ డబ్బులు సంబంధిత సంస్థలకు కట్టు కాకపోతే బీమా వర్తించడంలో జాబ్ ఏం జరుగుతుందన్నారు, ప్రతి ఖాతాదారులు తమబ్యాంకు సిబ్బంది తదితరులు గ్రామస్తులు లావ్యాదేవిలను బ్యాంకుకు వచ్చి సరి చేసుకోవాలని సూచించారు, తీసుకున్న రుణాలను సకాలంలో ఒకాయన చెల్లించాలని సూచించారు, బ్యాంకు ఖాతాకు ఈకేవైసి ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర రాణి, బ్యాంకు సిబ్బంది తదితరులు గ్రామస్తులు




# ఐజ మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులు

**అయిజ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 13**

:అయిజ మున్సిపాలిటీలో 20 ఉండగా 13 బిఆర్ఎస్ పార్టీ వారు గెలుపు 7 కాంగ్రెస్ పార్టీ వారు గెలుపు

గెలుపొందిన అభ్యర్థుల పేర్లు. 1)బీఆర్ఎస్ =79 ఓట్లతో గెలుపొందిన తిరుమలేష్.

2) బీఆర్ ఎస్ = 130 ఓట్లతో గెలుపొందిన రజాక్

3) కాంగ్రెస్ =124 ఓట్లతో గెలుపొందిన సంతోషమ్మ

4) బీఆర్ ఎస్=48.ఓట్లతో గెలుపొందిన జ్యోతి

5)కాంగ్రెస్ = 09 ఓట్లతో గెలుపొందిన యుగదంర్

6) బీఆర్ఎస్ =208 ఓట్లతో గెలుపొందిన మహేశ్వరి

7) బీఆర్ఎస్=579ఓట్లతో గెలుపొందిన బి.సరోజ.

8)బీఆర్ఎస్ 420ఓట్లతో గెలుపొందిన యం.నరసింహులు.

9) బీఆర్ఎస్=99ఓట్లతో గెలుపొందిన శివ.

10) కాంగ్రెస్ =49ఓట్లతో గెలుపొందిన రాదమ్మ

11)బీఆర్ఎస్=377ఓట్లతో గెలుపొందిన ఉప్పరి రామేశ్వరమ్మ.

12) బీఆర్ ఎస్=271 ఓట్లతో గెలుపొందిన శారద సువర్ణ.

13)బీఆర్ఎస్ =471ఓట్లతో గెలుపొందిన సియం.సురేష్.

14)బీఆర్ఎస్=524ఓట్లతో గెలుపొందిన యం.క్రిష్ణయ్య.

15)కాంగ్రెస్ =336ఓట్లతో గెలుపొందిన సులోచనమ్మ.

16)కాంగ్రెస్ = 643 ఓట్లతో గెలుపొందిన మద్దిలేటి.

17)బీఆర్ఎస్=384ఓట్లతో గెలుపొందిన పద్మ.

18)బీఆర్ఎస్= 62 ఓట్లతో గెలుపొందిన కే.నర్సమ్మ.

19)కాంగ్రెస్ =196ఓట్లతో గెలుపొందిన షేక్స వలి అచారి.

20),కాంగ్రెస్=164 ఓట్లతో గెలుపొందిన ఫరహీన్.మొత్తం గెలుపొందిన వార్డులు.బీఆర్ఎస్ 13. కాంగ్రెస్ 7

# ఎల్ టి ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టు మండల పాఠశాలలకు సైన్స్ కిట్ల పంపిణీ



**గట్టు ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):**

ఎల్ టి ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్,శిక్షణ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గట్టు మండల పరిధిలో దత్తత తీసుకున్న 17 గ్రామాల్లోని 4 ఎం పి యు పి ఎస్,6 జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలకు సైన్స్ కిట్లు అందజేశారు.మొత్తం 10 పాఠశాలలకు ఈ సైన్స్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా వనరులు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.సైన్స్ కిట్లలోని పరికరాల సహాయంతో విద్యార్థులు స్వయంగా ప్రయోగాలు నిర్వహించి సైన్స్ పాఠ్యాంశాలను సులభంగా, స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతోంది.ప్రయోగాత్మక విధానంలో బోధన జరగడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందడమే కాకుండా పరిశీలన శక్తి,విశ్లేషణ సామర్థ్యం,సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా దత్తత గ్రామాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి విద్యా సహాయక కార్యక్రమాలను కొనసాగిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు.

# కోస్గి మున్సిపాలిటీ కాంగ్రెస్ క్లీన్ స్వీప్

## వికసించని కమల దళం

## కనుచూపు మేరలో లేని బి ఆర్ ఎస్

కోస్గి ప్రజాజ్యోతి రిపోర్టర్ ఫిబ్రవరి 13 తెలంగాణ వ్యాప్తంగా జరిగిన ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలలో కొడంగల్ నియోజకవర్గ పరిధి లోని కోస్గి కొడంగల్ మద్దూర్ మున్సిపాలిటీ లను అధికార కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది కోస్గి మున్సిపాలిటీ నందుజరిగిన పదహారు కౌన్సిలర్ స్థానాలకు గాను పదహారు స్థానలను కైవసం చేసుకుంది జూష్ట్రవశ్రీఅకాంగ్రెస్ కు బి జె పి బి ఆర్ ఎస్ పార్టీలు ఏమాత్రం పోటీ ఇవ్వలేక పోయాయి కానీ 8వ వార్డు నందు బరిలోకి దిగిన స్వతంత్ర అబ్బ్యర్తి గట్టి పోటీనివ్వడం గమనహర్హం ఫలితాలు వెలువడిన అనంతరం స్థానిక శివాజీ కూడలి నందు ఆనందోత్సవాలతో బానసంచ పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు

ఈ ఫలితాలు అధికార కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పనులకు నిదర్శనం అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు

# రీ కౌంటింగ్‌లో కుట్ర

### -4 సార్లు రీ కౌంటింగ్ చేయడం ఏమిటి



**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 13**

:మా అభ్యర్థులను మోసం చేశారంటూ కౌంటింగ్ కేంద్రం దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా. బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి స్పోర్ట్స్అథారిటీ మాజీ చైర్మన్ డా. అంజనేయ గౌడ్ గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ గద్వాల జిల్లా కేంద్రంలోని గౌనుపాడు చివరలో



గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన మున్సిపాల్ ఎన్నికల కౌంటింగ్ లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 8,23వ వార్డులలో 4 సార్లు రీ కౌంటింగ్ నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పోలింగ్ ఎదుట రోడ్డుపై బఠాయించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. అక్రమాలకు పాల్పడిన ఆర్వో పై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాల చేశారు.రీ కౌంటింగ్ లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థులకు గెలిచినట్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా పదేపదే రీకౌంటింగ్ జరపడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు.కౌంటింగ్ సెంటర్లో బిఆర్ఎస్ అభ్యర్థులను తక్షణమే బయటికి పంపించకపోతే జిల్లా బందుకుపిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 11వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మారేపల్లి సురేందర్ రెడ్డి

### - 234 ఓట్ల తేడాతో ప్రత్యర్థిపై ఘన విజయం
### - స్థానిక, అభివృద్ధికే ప్రజల మద్దతు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి 11వ వార్డులో ఘన విజయం సాధించి కాంగ్రెస్‌కు మరో కీలక సీటును అందించారు. ప్రత్యర్థి బీ అర్ ఎస్ పార్టీ అభ్యర్థి గజగౌనీ సుభాష్ గౌడ్‌పై 234 ఓట్ల స్పష్టమైన మెజార్టీతో గెలిచి తన బలాన్ని చాటుకున్నారు.

ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టిన సురేందర్ రెడ్డికి ఓటర్లు పూర్తి మద్దతు తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతులు, డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్న హామీ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రత్యర్థి శక్తివంతంగా పోటీ చేసినప్పటికీ, అభివృద్ధి పనులే తుది ఫలితాన్ని నిర్ణయించాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఓట్ల లెక్కింపులో ప్రారంభం నుంచే ఆధిక్యంలో నిలిచిన సురేందర్ రెడ్డి చివరికి ఘన మెజార్టీతో విజయాన్ని ఖరారు చేసుకున్నారు. విజయం అనంతరం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధికి కట్టుబడి



పనిచేస్తానని, ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా భావిస్తానని తెలిపారు. 11వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలను నింపింది.

## ఐజ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులకు ఘన సన్మానం







### -శాలువా,పూలమాలతో సత్కరించిన ఎమ్మెల్సీ చల్లావెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 14:

అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐజ మున్సిపాలిలో 11వ తేదీ ఓటింగ్ జరగగా 13 వ తేదీన శుక్రవారం ఫలితాలు తెలుపగా ఆ ఫలితాలలో ఐజ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 13 వార్డులు బీఆర్ఎస్ పార్టీ తరపున మెజార్టీతో గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులను ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు.అనంతరం వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల నందు ఆంగ్ల భాషా దినోత్సవాన్ని శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఆవిర్భావ అనంతరం ఈ దినోత్సవాన్ని స్వర్గీయ సరోజినీ నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రఘు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి నరసింహ సిఆర్పి నాగరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాషలో తయారుచేసిన (టి ఎల్ ఎం )బోధన ఉపకారణాలను మరియు వివిధ భాషా కృత్యాలను ఆటలతో, పాటలతో, నృత్యాలతో వివిధ కృత్యాలను చాలా అద్భుతంగా ప్రదర్శించడం జరిగిందన్నారు అనంతరం క్విజ్ డ్రాయింగ్, స్పీచెస్ , గ్రామర్ పార్ట్స్ మొదలకు కృత్యాలను పరిశీలించారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు.ఈ విధంగా విద్యార్థులలో ఆంగ్లభాష పట్ల ఉన్న భయాన్ని పొగుడుతూ వారు భాషలో రాణించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు అన్నారు.సందర్భంగా విద్యార్థులను ఆశీర్వదించి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల,గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



## మేరా యువభారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**ధన్వాడ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి)**

ఓకంద్ర యువజన సర్వీసులు క్రీడల శాఖ సౌజన్యంతో మేరా యువ భారత్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ధన్వాడ మండలం కొండాపూర్ పీఎం శ్రీ గిరిజన గురుకులంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యువజన అధికారి వి కోటా నాయక్ గురుకుల ప్రిన్సిపాల్ ఎం రాజారాం హాజరై పోటీలను ప్రారంభించారు

పోటీలలో కబడ్డీ వాలీబాల్ నెట్‌బాల్ వంటి క్రీడలు నిర్వహించగా విజేతలకు మెమెంటోలు సర్టిఫికెట్లు అందజేశారు ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యానికి మాత్రమే కాకుండా మానసిక వికాసానికి కూడా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు

కార్యక్రమంలో నెట్‌బాల్ కోచ్ డా రామ్మోహన్ గౌడ్ పీఈటీ ఆంజనేయులు అధ్యాపకులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులై వారికి కేటాయించిన భాధ్యతలు చక్కగ నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నరసింహ హాజరయ్యారు.ఈ సంధర్భంగా మట్లాడుతు ఇలాంటి కార్యక్రమములు విద్యార్థితులకు నిర్వహించడము వలన విద్యార్థులు భవిషతులో చక్కని లక్ష్యాలు నెరవేర్చుకొని వారీ ఎదుగుదలకు ఇలాంటి కార్యక్రమములు ఉపయోగపతాయని అన్నారు. మండల విద్యాధికారిగా ఎన్.భింధు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా డి.ధీప్తి,16 మంది విద్యార్థిలు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు చక్కని విద్య బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. నిరంజన్ రఘు, పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, నాగరాజు, వరలక్ష్మి, వనిత,రామస్వామి తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# 49వ డివిజన్‌లో కాంగ్రెస్ విజయఢంకా

**- ప్రసన్న ఆనంద్ గౌడ్ గెలుపు**

**- ఉత్కంఠభరిత పోరుకు తెర... అభివృద్ధే లక్ష్యమని కొత్త కార్పొరేటర్ హామీ**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్‌లో ఉత్కంఠభరితంగా సాగిన పోరుకు తెరపడింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రసన్న ఆనంద్ గౌడ్ విజయం సాధించి కాంగ్రెస్ ఖాతాలో మరో కీలక సీటును జమ చేశారు.

ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచే ఆధిక్యంలో కొనసాగిన ఆమె చివరకు స్పష్టమైన మెజార్టీతో గెలిచి ప్రత్యర్థులను వెనక్కి నెట్టారు. ఈ ఫలితంతో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు కేరింతలతో సంబరాలు జరుపుకున్నారు. డివిజన్ వ్యాప్తంగా మిఠాయిలు పంచుతూ విజయోత్సాహాన్ని పంచుకున్నారు.

ప్రచార సమయంలో ప్రజలకు చేరువై, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆమెకు ఓటర్లు మద్దతు పలికినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, కాలనీ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ప్రజలకు భరోసా కల్పించారు.

విజయం అనంతరం ప్రసన్న ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, "49వ డివిజన్ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి సమస్యకు ముందుండి పనిచేస్తాను" అని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఈ విజయం మరింత ఉత్సాహాన్ని నింపింది.

## వేసవిలో నీటి ఎద్దడి ఉండొద్దు



**ఎర్రవల్లి/ఇటిక్యాల(ప్రజా జ్యోతి)13:**
రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల తాగునీటి అవసరాలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా,శుక్రవారం పుటాన్ దొడ్డి గ్రామ సర్పంచ్ చిన్న నారాయణ పంచాయతీ కార్యదర్శి యస్ వెంకట్ నారాయణతో కలిసి గ్రామం లో నిరుపయోగంగా ఉన్న ఐదు చేతి పంపులను గుర్తించి కొత్త భాగాలు అమర్చి మరమ్మతులు చేయిస్తున్నారు,చేతి పంపుల రిపేర్ల ద్వారా మంచినీటి సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ ప్రజలు సిసి రోడ్ల పైన మురుగునీరు చల్లకూడదని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు,ప్రజలందరూ కలిసి గ్రామ న్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.

# 39వ డివిజన్‌లో కాంగ్రెస్ జోరు -- హాజీరా బేగం ఘన విజయం

**డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ కుటుంబానికి ప్రజల మద్దతు... అభివృద్ధికే ఓటర్ల తీర్పు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ మరో విజయాన్ని నమోదు చేసుకుంది. 39వ డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన హాజీరా బేగం ఘన విజయం సాధించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ సతీమణిగా పోటీ చేసిన ఆమెకు ప్రజలు విశేష మద్దతు తెలపడంతో విజయం సులభమైంది. ఎన్నికల ప్రచారంలో డివిజన్ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తానని ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. మహిళా అభ్యర్థిగా అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇవ్వడం కూడా గెలుపుకు కారణమైందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ఓట్ల లెక్కింపులో ప్రారంభం నుంచే ఆధిక్యంలో కొనసాగిన ఆమె చివరకు స్పష్టమైన మెజార్టీతో విజయాన్ని ఖాయం చేసుకున్నారు.

విజయం అనంతరం హాజీరా బేగం మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 39వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు.



## మహిళా సంఘం భవనం కు భూమి పూజ చేసిన సర్పంచ్

**రూ.10 లక్షలతో నిర్మాణం పనులు ప్రారంభం**



**చిన్నంబావి, ఫిబ్రవరి 13 ( ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండలంలోని గడ్డ బస్వాపురం గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్దకల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా,సామాజికంగా అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గ్రామ సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ,విద్యారంగం అభివృద్ధి, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీసన్న, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 57వ డివిజన్‌లో కాంగ్రెస్ జయభేరి

**- 150 ఓట్ల మెజార్టీతో ఎంపీ. ప్రవీణ్ కుమార్ ఘన విజయం**
**- సీనియర్ నేత కృష్ణమోహన్‌పై స్పష్టమైన ఆధిక్యం...**
**- అభివృద్ధి హామీలకు ప్రజల మద్దతు**



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ మరో కీలక విజయాన్ని నమోదు చేసింది. 57వ డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రవీణ్ కుమార్ 150 ఓట్ల స్పష్టమైన మెజార్టీతో ఘన విజయం సాధించారు.సీనియర్ నేత కృష్ణమోహన్‌పై పోటీ ఉత్కంఠభరితంగా సాగినప్పటికీ, ప్రచారంలో ప్రారంభం నుంచే ప్రజల మద్దతు కూడగట్టుకున్న ప్రవీణ్ కుమార్ ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నారు. ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్‌లోనూ ముందంజలో నిలిచి చివరకు విజయం ఖాయం చేసుకున్నారు. డివిజన్‌లో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. యువ నాయకుడిగా ప్రజలకు అందుబాటులో ఉండటం, స్థానిక సమస్యలపై చురుకుగా స్పందించడం గెలుపుకు దోహదపడిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. విజయం అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ 57వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఈ విజయం ఆనందోత్సాహాలను నింపింది.

## కిష్టాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసిన సర్పంచ్ కొండయ్య



**ధన్వాడ 13ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుభారంభంగా భూమిపూజ కార్యక్రమాన్ని సర్పంచ్ కొండయ్య నిర్వహించారు కార్యక్రమంలో గ్రామస్థులు హాజరై శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు గోపాల్ రెడ్డి గ్రామ కార్యదర్శిరాఘవేందర్ గౌడ్ వార్డు సభ్యులు కృష్ణ శ్రీను నరేష్ పాల్గొని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం ప్రభుత్వం చేపడుతున్న ముఖ్య సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ అపహరణ

ఎర్రవల్లి/ఇటిక్యాల(ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 13:ఎర్రవల్లి మండల పరిధిలోని వేముల శివారు లోని వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ అపహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, కోదండపురం ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి కథనం మేరకు మొటాటి నాగేశ్వర్ రెడ్డి తండ్రి బిచ్చి రెడ్డి పైపాడు గ్రామం వడ్డేపల్లి మండలం ఎర్రవల్లి మండలం వేముల శివారులోని 45 ఎకరాల వ్యవసాయ పోలం ఉన్నది అట్టి పొలాన్ని సాగు చేయుటకు మా గ్రామానికి చెందిన హరిజన బీసన్న అనే వ్యక్తిని సహాయకుడిగా పెట్టుకున్నాం అతని భార్య ఆరిజన రాములమ్మ పేరు మీదుగా సోనాలిక్ ట్రాక్టర్ తీసుకున్నాం ఇంజన్ నెంబర్ యూ3యూ619 ట్రాక్టర్ వ్యవసాయ పొలానికి వాడుకుని షెడ్ లో పెట్టే వాళ్ళం అట్టి పొలానికి కాపుల దారుణనిగ మునిస్వామి తండ్రి హనుమంతు వయసు (46) నడిగడ్డ మల్కాపురం రాయచూర్ జిల్లా ఫిబ్రవరి శనివారం ఏడవ తేదీ సీతారాములు గౌడ్ వెంకటేశ్వర్లు ఇద్దరు పోలం పనికి వెళ్లి పనిముట్లను ట్రాక్టర్ దగ్గర పెట్టి వెళ్లారు,మరుసటి రోజు ఆదివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో సీతారాములు గౌడ్ ట్రాక్టర్ కనిపించడం లేదని ఫోన్ చేసి చెప్పిండు వెంటనే నేను అక్కడికి వెళ్లి పొలం చుట్టుపక్కల అంత వెతికన ట్రాక్టర్ కనిపించడం లేదు,మా పొలం కాపలాదారుడు మునిస్వామి తీసుకపోయింటాడని అనుమానం ఉందని శుక్రవారం కోదండపురం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేశాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు.